## రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్‌కు శుభాకాంక్షలు

అనిల్‌కుమార్‌యాదవ్‌ను సత్కరిస్తున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

బేగంపేట్, ఫిబ్రవరి 20: రాజ్యసభ సభ్యుడిగా నియమితులైన కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు అనిల్‌కుమార్ యాదవ్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినందించారు. యాదగిరిగుట్ట దేవాలయం మాజీ ట్రస్ట్ బోర్డు సభ్యులు ఎడ్ల రాజ్‌కుమార్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీధర్‌తో కలిసి అనిల్‌కుమార్‌ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## పిల్లలను ఎత్తుకుపోయేవాళ్లు అనుకొని.. దాడి

### బస్తీవాసులపై కేసు నమోదు

అడ్డగుట్ట, ఫిబ్రవరి 20: చైల్డ్ లేబర్‌ను పట్టుకునేందుకు వచ్చిన సివిల్ పోలీసులకు అంబేద్కర్‌నగర్ వాసులు చెమటలు పట్టించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు చైల్డ్ ప్రొటెక్షన్ ఫోర్స్ ప్రాజెక్టు అధికారి శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఇన్‌స్పెక్టర్ రవికుమార్ ఆధ్వర్యంలో చైల్డ్ లేబర్‌ను పట్టుకునేందుకు సోమవారం రాత్రి సంగీత్ చౌరస్తా వద్ద మాటు వేశారు. సంగీత్ చౌరస్తా నుంచి రైల్ నిలయం వెళ్లే దారిలో ఓ హోటల్ వద్ద చిన్నారులు కూర్చుని ఉండగా చైల్డ్ ప్రొటెక్షన్ ఫోర్స్‌తో పాటు ఒక ఎస్సై, ఇద్దరు కానిస్టేబుళ్లు చిన్నపిల్లలను పట్టుకునేందుకు వెళ్లగా పిల్లలు భయపడి అంబేద్కర్‌నగర్ బస్తీలోకి వెళ్లారు. బస్తీలోకి వెళ్లిన పోలీసులను పిల్లలను పట్టుకుపోయేవాళ్లనుకొని వారిపై బస్తీవాసులు దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో ఎస్సై రవికుమార్ తీవ్రంగా గాయపడ్డారు. మిగతా వారు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. దాడిలో గాయపడ్డ పోలీసులు తుకారాంగేట్ పోలీస్ స్టేషన్‌లో రాత్రి పదకొండు గంటల సమయంలో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రజలకు అనుగుణంగా అభివృద్ధి పనులు

*ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్*

బేగంపేట్, ఫిబ్రవరి 20: ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టి ఎలాంటి అసౌకర్యానికి గురి కాకుండా చూస్తామని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. మంగళవారం రాంగోపాల్‌పేట్ డివిజన్‌లోని పీజీ రోడ్డులో ఆయన వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే దృష్టికి పలు సమస్యలను స్థానికులు తీసుకురాగా వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.అదే విధంగా డిమ్మీ పాన్‌షాపు నుంచి రామ మందిరం వరకు రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నదని నూతన రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు. రోడ్డు నిర్మాణానికి రూ.30 లక్షలు మంజూరు చేయించడం జరిగిందని త్వరలోనే పనులు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో బేగంపేట్ కార్పొరేటర్ మహేశ్వరి,జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులు, స్థానిక నాయకులు కిశోర్, శ్రీహరి, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

పీజీ రోడ్డులో స్థానిక సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

## సిక్కులకు అండగా ఉంటాం

అమీర్‌పేట్, ఫిబ్రవరి 20 : సిఖ్ సమాజానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్ని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. అమీర్‌పేట్ గురుద్వారా ప్రబంధక్ కమిటీకి ఇటీవల జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన సర్దార్ దర్శన్‌సింగ్ ఆధ్వర్యంలో ఏర్పడిన నూతన కమిటీ ప్రతినిధులు మంగళవారం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యే నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ.. గడిచిన 10 ఏండ్లల్లో సిక్కు సోదరులకు అన్ని విధాలుగా అండగా ఉన్నామన్నారు. భవిష్యత్‌లో కూడా వారికి తోడుగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఎన్.శేషుకుమారి, సిక్కు సమాజ ప్రతినిధులు సర్దార్ కుల్వంత్‌సింగ్ (టిల్లు), సుమిత్‌సింగ్, అజ్జు, లాహోర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కొత్త నైపుణ్యాలు నేర్పించాలి

*కామర్స్ విభాగం వార్షిక డిపార్ట్‌మెంటల్ సదస్సులో వక్తలు*

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 20: ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ విభాగం వార్షిక డిపార్ట్‌మెంటల్ సదస్సును మంగళవారం ఘనంగా నిర్వహించారు. కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ఓయూ వీసీ ప్రొఫెసర్ రవీందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కామర్స్ విద్యలో నూతన పోకడలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. వాటిని అధ్యాపకులు ఎప్పటికప్పుడు నైపుణ్యాలు నేర్చుకుని, విద్యార్థులకు నేర్పించాలని సూచించారు. కామర్స్ విద్య ప్రస్తుత అవసరాలు, దాని ప్రాముఖ్యత గురించి చర్చించారు. కామర్స్ విభాగం హెడ్ ప్రొఫెసర్ డి. చెన్నప్ప మాట్లాడుతూ విభాగం పాఠ్య ప్రణాళిక గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ శ్రీనగేశ్, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీరాములు, డీన్ ప్రొఫెసర్ గంగాధర్, ప్రొఫెసర్ అప్పారావు, ప్రొఫెసర్ శేఖర్, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నరేశ్‌రెడ్డి, ప్రొఫెసర్లు ప్యాట్రిక్, కవితాదేవి, సీవీ రంజని, డాక్టర్ జి. శ్రీనివాస్, డాక్టర్ కె. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సదస్సును ప్రారంభిస్తున్న అతిథులు, నిర్వాహకులు

## అమ్మవారికి కోటి కుంకుమార్చన

కూరగాయల అలంకరణలో దర్శనమిస్తున్న అమ్మవారు

కోటి కుంకుమార్చన పూజల్లో భాగంగా నిర్వహించిన సుహాసిని పూజల్లో భక్తులు, ఈవో గుత్తా మనోహర్‌రెడ్డి

బేగంపేట్, ఫిబ్రవరి 20: సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి దేవాలయంలో మంగళవారం అమ్మవారికి కోటి పసుపు కుంకుమార్చన పూజలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో అమ్మవారిని వివిధ రకాల కూరగాయలతో అలంకరించారు. దేవాలయంలో ఈ పూజలను పురస్కరించుకొని సుహాసిని పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఈవో గుత్తా మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు. వందలాది మంది మహిళా భక్తులు పాల్గొని అమ్మవారికి పసుపు కుంకుమను సమర్పించారు.

## కేంద్రప్రభుత్వానికి వ్యతిరేకంగా..

కంటోన్మెంట్ బోర్డు పరిధిలో నివాసం ఉంటున్న ప్రజలందరికీ నేటి నుంచి బోరు నీటికి మీటర్లు పెట్టి పన్నులు వసూలు చేయాలని కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ..మంగళవారం కంటోన్మెంట్ బోర్డు సీఈఓ మధుకర్ నాయక్‌కు కంటోన్మెంట్ ప్రజల పక్షాన ప్రముఖ సామాజిక కార్యకర్త తేలుకుంట సతీష్ గుప్తా వినతిపత్రం అందజేశారు.

*- మారేడ్‌పల్లి, ఫిబ్రవరి 20*

# బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటు

సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్

హన్మంతరెడ్డి పార్థివదేహం వద్ద నివాళులర్పిస్తున్న డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత దంపతులు

సికింద్రాబాద్, ఫిబ్రవరి 20 : బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు హనుమంతరెడ్డి మృతి పార్టీకి తీరని లోటు అని సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అతడి మృతి పట్ల తన ప్రగాఢ సంతాపం తెలిపారు. అంతేకాకుండా పార్టీలో నిబద్ధతతో ఉండి పార్టీకి సేవలు అందించారన్నారు. అదేవిధంగా హనుమంత రెడ్డి కుటుంబ సభ్యులకు తన సానుభూతి తెలిపారు.

### నివాళులర్పించిన డిప్యూటీ మేయర్ దంపతులు

అడ్డగుట్ట, ఫిబ్రవరి 20 : మెట్టుగూడ విజయపురి కాలనీకి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు హన్మంతరెడ్డి మంగళవారం గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతాశోభన్‌రెడ్డి, బీఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డిలు విజయపురి కాలనీలోని హన్మంతరెడ్డి నివాసానికి వెళ్లి ఆయన భౌతికకాయంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## కృత్రిమ మేధస్సుపై అవగాహన

సెమినార్‌లో ప్రసంగిస్తున్న డాక్టర్ అరవింద్

అమీర్‌పేట్, ఫిబ్రవరి 20: వ్యాధులను గుర్తించేందుకు జరిగే డయాగ్నోసిస్‌లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పనితీరుపై బేగంపేట్‌లోని సెయింట్ ఫ్రాన్సిస్ కళాశాలలో మంగళవారం జాతీయ సెమినార్ నిర్వహించారు. దేశం నలుమూలల నుంచి పాల్గొన్న దాదాపు 300 మంది ప్రతినిధులకు కృత్రిమ మేధస్సు ద్వారా ఆరోగ్య సంరక్షణకు సంబంధించి తమ ఆలోచనలు పంచుకోవడంతో ప్రతి ఒక్కరూ కొత్త విషయాలు తెలుసుకునేందుకు అవకాశం లభించిందని ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సెమినార్‌కు ముఖ్యఅతిథిగా మైక్రోబయాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు డాక్టర్ అరవింద్ ఎం.దేశ్‌ముఖ్‌తో పాటు అటల్ ఇన్‌క్యూబేషన్ సెంటర్ చీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ డాక్టర్ జహూరుల్లాలతో పాటు వివిధ విభాగాలకు చెందిన డాక్టర్లు కృత్రిమ మేధస్సు ప్రాముఖ్యతపై ప్రసంగించారు.

## సమస్యలను పరిష్కరించుకోవాలి

ఖైరతాబాద్, ఫిబ్రవరి 20 : క్రైస్తవులు సమన్వయంతో సమస్యలు పరిష్కరించుకోవాలని మాజీ డీజీపీ నియోల్ స్వర్ణజిత్ సేన్ పిలుపునిచ్చారు. గ్లోబల్ అలయెన్స్ ఆఫ్ క్రిస్టియన్ లీడర్స్, క్రిస్టియన్ జేఏసీ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన స్వర్ణజిత్ సేన్ మాట్లాడుతూ.. క్రైస్తవులపై పలు ప్రాంతాల్లో దాడులు జరిగాయని, వాటిని ఖండించాల్సిందేనన్నారు. అయితే ఐక్యమత్యంగా సంయమనం పాటించాలని, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలన్నారు. జేఏసీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని, క్రైస్తవులు, చర్చిలపై దాడులు జరిగిన క్రమంలో తక్షణమే స్పందించేలా స్పెషల్ , ఫ్లయింగ్ స్క్వాడ్‌లు ఏర్పాటు చేయాలని, ఆ దిశగా ప్రభుత్వానికి క్రైస్తవ సంఘాలు నివేదించాలన్నారు. క్రైస్తవుల సంక్షేమానికి తనవంతు సహకారం అందిస్తానన్నారు. క్రిస్టియన్ జేఏసీ ప్రతినిధి జేరుషలేం మత్తయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల కాలంలో క్రైస్తవులు భయంతో జీవిస్తున్నారని, వారిపై దాడులు, దౌర్జన్యాలు పెరిగాయన్నారు. జన్‌వాడలోని చర్చిపై జరిగిన దాడిని ఖండిస్తున్నామని, ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చెర్ల మండలం దానవాయిపేటలో న్యూబెతెస్థ చర్చిని కొందరు తగులబెట్టారని, గత ఏడాది డిసెంబర్‌లోనే 20 చర్చిలపై దాడులు జరిగాయన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో టీపీసీసీ క్రిస్టియన్ కమ్యూనిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ సీఏ డానియల్ ఆడమ్స్, జేఏసీ ప్రతినిధులు విల్సన్, ఇజ్రాయిల్, ఈర్మియా, పీటర్, బెజవాడ రవికుమార్, జోసఫ్ పాల్గొన్నారు.

## బస్తీలు, కాలనీలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలి..

హిమాయత్‌నగర్, ఫిబ్రవరి 20: ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని హిమాయత్‌నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మిరామన్‌గౌడ్ అన్నారు. మంగళవారం ఆయిల్‌సీడ్స్ కాలనీలో ఆయా శాఖల అధికారులతో కలిసి ఆమె పర్యటించారు. వీధి దీపాలు,పారిశుధ్యం,రోడ్ల మరమ్మతులు వంటి సమస్యలను స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. బస్తీలు,కాలనీలు పరిశుభ్రంగా ఉండేలా పారిశుధ్య విభాగం చర్యలు తీసుకోవాలని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు దశలవారీగా పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో నారాయణగూడ జలమండలి మేనేజర్ మహేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రామన్ గౌడ్, మహేశ్, అనీష్‌గంగపుత్ర, అభిషేక్, సుజాత, హితేష్, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## 26 నుంచి ఓయూలో..

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 20: ఉస్మానియా యూనివర్సిటీ సోషియాలజీ విభాగం ఆధ్వర్యంలో 'తెలంగాణ పునర్నిర్మాణం – అభివృద్ధి దృక్పథాలు'పై ఈ నెల 26 నుంచి మూడు రోజుల పాటు జాతీయ సదస్సును నిర్వహించనున్నట్లు సదస్సు డైరెక్టర్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చింత గణేశ్ తెలిపారు. 26న ఉదయం పది గంటలకు ఆర్ట్స్ కళాశాలలోని రూం నంబర్ 133లో జరుగనున్న సదస్సు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ప్రొఫెసర్ కోదండరాం హాజరుకానున్నారు. ప్రారంభ సదస్సు అనంతరం 'తెలంగాణ పునర్నిర్మాణం: ఎమర్జింగ్ ఇష్యూస్, పాలసీ ఇంటర్వెన్షన్స్ అండ్ డెవలప్‌మెంట్ ప్రాస్పెక్ట్స్' అంశంపై ప్లీనరీ సెషన్ ఉంటుందని పేర్కొన్నారు. దీనికి విద్యావేత్తలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, అధికారులు, పత్రికా సంపాదకులు, వివిధ రంగాల నిపుణులు హాజరవుతారని వివరించారు. సదస్సు ముగింపునకు రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి హాజరుకానున్నారు. ఈ సదస్సుకు విద్యార్థులు, మేధావులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఓయూలో త్వరలో.. మాక్ అసెంబ్లీ

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 20: సామాజిక తెలంగాణ స్టూడెంట్స్ అసోసియేషన్ (ఎస్టీసీఏ) ఆధ్వర్యంలో త్వరలో మాక్ అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చింత గణేశ్, సోషల్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ కుతాడి అర్జున్‌రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవాటు చేసుకొని సామాజిక సమస్యలకు పరిష్కార మార్గాలు చూపాలని కోరారు. ఎస్టీఏ ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు తాళ్ళ అజయ్ మాట్లాడుతూ.. కులగణన, బీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు, ఉచిత విద్య, వైద్యం, సంపద సమాన పంపిణీ, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల కల్పన వంటి అంశాలపై జరుగుతున్న కార్యక్రమంలో విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ విద్యార్థి సంఘాల నాయకులు ఆర్ ఎల్ మూర్తి, ఆంజనేయులు ముదిరాజ్, శెట్టి, మనోజ్, రవినాయక్, ప్రసాద్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మాక్ అసెంబ్లీ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చింత గణేశ్

## యోధ పుస్తకం పంపిణీ

ప్రముఖ రచయిత, యువ కవి కల్లెం నవీన్‌రెడ్డి రచించిన 'యోధ'పుస్తకాన్ని విద్యార్థి నాయకులు మంగళవారం అందుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో రచయిత విద్యార్థి నాయకులకు పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అంసా ఓయూ అధ్యక్షుడు నామ సైదులు, బీఆర్ఎస్వీ నాయకులు వల్లమల్ల కృష్ణ, హరిబాబు, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

*- ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 20*

## సర్ఫరాజ్ షేక్‌కు ఓయూ డాక్టరేట్

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 20: ఉస్మానియా యూనివర్సిటీ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగంలో సర్ఫరాజ్ షేక్ డాక్టరేట్ సాధించారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ వి. చంద్రశేఖర రావు పర్యవేక్షణలో 'స్టేటస్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషనల్ రిపాజిటరీస్ డెవలప్‌డ్ బై స్పెషల్ లైబ్రరీస్ ఇన్ ఇండియా'యాన్ ఎక్స్‌ప్లోరేటరీ స్టడీ'అనే అంశంపై పరిశోధన పూర్తి చేసి సర్ఫరాజ్ సమర్పించిన పరిశోధనా గ్రంథాన్ని పరిశీలించిన ఓయూ ఎగ్జామినేషన్ బ్రాంచి అధికారులు ఆయనకు పీహెచ్‌డీ పట్టాను ప్రదానం చేస్తున్నట్లు ఒక ప్రకటన విడుదల చేశారు. సూర్యాపేట జిల్లా నడిగూడెంకు చెందిన ఆయన ప్రస్తుతం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం క్యాంపస్‌లోని సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్‌లో లైబ్రేరియన్‌గా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయనను ఓయూ లైబ్రేరియన్ డాక్టర్ ఏఎస్ చక్రవర్తి, డాక్టర్ ఎస్ యాదగిరి, డాక్టర్ జక్కుల కోటేశ్వరరావు, మల్లి కార్జున్, దివాకర్ తదితరులు అభినందించారు.

**IN THE COURT OF THE HON'BLE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL-CUM-XXVII ADDL. CHIEF JUDGE : CITY CIVIL COURT : AT SECUNDERABAD**

**O.P.No. 359 OF 2022**

BETWEEN:
Sri.Venkagoni Pandari Goud ... Petitioner
AND
Sri.B.Prabhakar Reddy and Others ... Respondents

To
**Sri.B.Prabhakar Reddy, S/o.B.Manikya Reddy, Aged:46 Years, Occ: Driver of Crime Vehicle, R/o.H.No.8-5-283/B, Mallikarjuna Colony, Old Bowenpally, Secunderabad-500011 ... Respondent No.1**

Please take notice that the above Petitioner has filed the above case for compensation of Rs. I2,00,000/- (Rupees Twelve Lakhs Only) against the Respondents. The Hon'ble Court has ordered a Publication against you for service of summons by way of Paper Publication. Therefore, you are hereby directed to appear before the said Court on **01-03-2024 at 10.30 A.M.** personally or through an Advocate, failing which the matter will be heard in your absence.

// BY ORDER OF THE COURT//

**Sd/- G.UDAY KUMAR, SREE LATHA CHATLA, Advocates**
# I0-1-703, Plot No.514,
Ist Floor, Road No.10, Lane No.9,
Kasturba Gandhi College Road,
West Marredpally, Secunderabad-500026.

**IN THE COURT OF THE HON'BLE XXVII ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURTS COMPLEX AT: SECUNDERABAD**

**O.S. NO. 16 OF 2024**

**Between: Sri. Vinod Kumar Mitta & Others ...Plaintiff**
**And**
**The Tahsildar Marredpally Mandal & Others ...Defendants**

**To: ALL CONCERNED**
**SUMMONS**

Take notice that the above named Plaintiffs have filed the above suit for declaration to declare them as legal heirs and successors of Late Mitta Vasant Rao S/o. Late M. Lakshminarasaiah who died intestate on 19-05-2021 and also her estate mentioned as Suit Schedule of Property. The above said case stands posted to **28-03-2024 at 10.30 a.m.** before the above said Hon'ble Court calling for objections if any from the general public and for their appearance. If anybody having any objections if any and if they fail to appear on the date and time mentioned above either in person or though pleader, the matter will be heard and decided in their absence in accordance with law.

**Schedule of Property**

All that the House constructed on Plot No.89 forming part of Survey No.74/7, admeasuring 333.33 Sq. Yards or equivalent to 278.66 Sq. Meters, situated at East Marredpalli, Secunderabad Contonment, Secunderabad and bounded by: **North:** 40' Wide Road, **East:** Plot No.90, **South:** Plot No.92, **West:** Plot No88

**//BY ORDERS OF THE HONOURABLE COURT//**
Sd/- **M/s. S. SHEKHAR REDDY,** Advocates
D.No. 3-9-419/1, Saraswathinagar Colony,
Mansoorabad, Hyderabad-500074.
Mobile No. 7989026886 & 9848092440.
**Counsel for the Plaintiffs.**

## మేడారం ఎఫెక్ట్:

బస్సులన్నీ మహా కుంభమేళ 'సమ్మక్క–సారలమ్మ' జాతరకు .. నగరంతో పాటు జిల్లాలకు వెళ్లాలంటే బస్సుల కొరతతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఉన్న అరకొర బస్సులతో జనాలు కిక్కిరిసిపోతున్నారు. బస్సులు సరిపడా లేకపోవడంతో మంగళవారం జూబ్లీ బస్ స్టేషన్‌లో ప్రయాణికుల సందడి కనిపించింది.

ప్రయాణికుల అవస్థలు:

సికింద్రాబాద్ స్టేషన్ రోడ్డులోని మేడ్చల్ బస్‌స్టాప్‌లో ప్రయాణికులు, కళాశాల విద్యార్థులు కిక్కిరిసిపోయారు. ఓ పక్క ఎండ.. మరోపక్క బస్సుల కొరతతో మంగళవారం సాయంత్రం మేడ్చల్ బస్‌స్టాప్‌లో కనిపించిన రద్దీ

## సమస్యల పరిష్కారానికి కృషి

రోడ్డు కబ్జాకు సంబంధించి ఆర్డీఓ ధరమ్‌సింగ్‌కు వినతిపత్రం అందజేస్తున్న మార్కెట్ మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్ తదితరులు

కంటోన్మెంట్, ఫిబ్రవరి 20: రెండో వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తున్నట్లు బోయిన్‌పల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం రెండో వార్డు ఇందిరమ్మనగర్ రామాలయం ప్రాంతంలో రోడ్డుకు అడ్డంగా నిర్మాణం చేపట్టారని దీంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. తక్షణమే రోడ్డుకు అడ్డంగా నిర్మించిన దానిని తొలగించాలని కోరుతూ సికింద్రాబాద్ ఆర్డీఓ ధరమ్‌సింగ్‌కు స్థానికులతో కలిసి టీఎన్ శ్రీనివాస్ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నగేష్, షేక్ బాబు, వెంకట్‌రావు, మహేశ్, శ్యామ్, నవీన్, జగన్, రామకృష్ణ, వెంకట్, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డిస్కౌంట్ పేరుతో బేరాలు

బంజారాహిల్స్: సేల్స్‌మన్‌ను దృష్టి మళ్లించి.. ఖరీదైన పట్టుచీరలతో ఉడాయించిన వ్యక్తులపై బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో చీటింగ్ కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్ నం. 10లోని ముగ్దా షోరూమ్‌లోకి ఈ నెల 18న సాయంత్రం కొంత మంది గుర్తు తెలియని మహిళలు షాపింగ్ కోసం వచ్చారు. పెళ్లి కూతురు కోసం చీరలు కావాలంటూ కాసేపు వెతికి.. ఒక చీరను సెలెక్ట్ చేశారు. బిల్ కౌంటర్ వద్దకు ఒకరు వెళ్లి.. తమకు 15 శాతం డిస్కౌంట్ కావాలని అడిగారు. 10 శాతం మాత్రమే డిస్కౌంట్ ఇవ్వగలమని సేల్స్‌మన్ చెప్పడంతో.. తమకు చీర అక్కరలేదంటూ వచ్చిన వారంతా బయటకు వెళ్లిపోయారు. దీంతో ఆ చీరను వెనక్కి తీసుకొచ్చిన సేల్స్‌మన్ టేబుల్‌పై చూడగా.. మూడు ఖరీదైన పట్టుచీరలు కనిపించలేదు. దీంతో షాపులోని సీసీ పుటేజీని పరిశీలించగా.. వచ్చినవారిలో ఒక మహిళ మూడు చీరలను తీసుకుని షాపులో నుంచి ఉడాయిస్తున్న దృశ్యం కనిపించింది. ఖరీదైన పట్టుచీరలు తస్కరించిన ముఠాపై చర్యలు తీసుకోవాలని కోరుతూ స్టార్ మేనేజర్ సత్యచంద్ర మంగళవారం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

**NOTICE REGARDING LOSS OF SHARE CERTIFICATES**

held individually in the names of Mr. Guddeti Surya Shankar Reddy and Ms. Guddeti Adilakshmi Devi.

Notice is hereby given that the Certificate(s) for the under mentioned Equity Shares of Kartikeya Industries Private Limited, having Registered Office at Plot No. 227, Kartikeya Towers, 5th Floor, S.Y No: 44/1, Mathrusree Nagar, Miyapur, Hyderabad-500049, Telangana, India, ("Company") have been lost / misplaced and the holder(s) of the said Equity Shares have applied to the Company to issue respective duplicate Share Certificate(s).

Any person who has a claim in respect of the said Shares should lodge the same with the Company at its Registered Office within 21 (twenty-one) days from this date else the Company will proceed to issue duplicate certificate(s) to the below mentioned applicants without any further intimation.

| Folio No. | Name of the Shareholder | No. of Shares | Distinctive Number From | Distinctive Number To | Certificate Numbers |
|---|---|---|---|---|---|
| 11 | Mr. Guddeti Surya Shankar Reddy | 1,60,000 | 5350001 | 551000 | 14 |
| 11 | Mr. Guddeti Surya Shankar Reddy | 1,50,000 | 11360725 | 11510724 | 56 |
| 12 | Ms.Guddeti Adilakshmi Devi | 4,40,000 | 5510001 | 5950000 | 15 |
| 12 | Ms